# మనసులు మారాలి!



* రచన : శ్రీ నూతి శ్యామసుందర్ *

ప్రభాత వేళ, బాలభానుడు తన లేత కిరణములచే ప్రజల్ని మేల్కొలుపుతున్నాడు. పక్షుల కిలకిలారవములు, గుడిలోని జేగంటలు గణగణ మ్రోగుతూ, భాస్కరునికి స్వాగతం పలుకుతున్నాయి.

పూజారి రామయ్య దేవుడికి నైవేద్యం సమర్పిస్తున్నాడు. నుదుట విభూది రేఖలు, పట్టుధోవతి మెడలో రుద్రాక్ష మాలతో గంభీరముగా చూపరులను ఇట్టే ఆకర్షిస్తాడు. దేవుడికి ఆరగింపు అయి బయటికి రాబోయేసరికి అక్కడ ఒక స్త్రీ నిలబడివుంది. పూజారి ఆమెను ఎవరమ్మా నీవు, లోపలికి రా తల్లి అని ప్రేమమీద పిలువగా ఆమె సంతోషంతో స్వామి, నేను, నేను రావచ్చా స్వామి. వద్దు నే రాకూడదు, అంటరానిదాన్ని, తనివి తీరా ఆ దేవుని చూడ నోచుకోని అభ్యాని స్వామి. అలా ఎందు కనుకుంటావమ్మా, ఆ పరమాత్ముని దృష్టిలో అందరూ సమానులే, మన మందరం అతని బిడ్డలమే తల్లి. ఈ కుల, మత భేదాలు వాని దృష్టిలో లేవు. ఇవి అన్ని ఈ మానవుడు ఏర్పరచుకున్న బంధనాలు తల్లి.

నిన్ను ఈ దైవ సన్నిధికి రాకుండా ఆపగలం కాని నీ మనసును ఆపగలమా తల్లి. రా తల్లి. వచ్చి నీ దేవుని మనసారా పూజించు తల్లి.

క్రమక్రమంగా ఆలయమంతా జనంతో నిండిబోయింది. అందరూ వెళ్ళిపోయేసరికి ఆలయమంతా బాసిగా మిగిలింది. అందులో వున్నవారు పూజారి, ఆ అమ్మాయి తప్ప ఇంకెవరూ లేరు. అమ్మా ఎక్కడమ్మా నీ ఇల్లు? అని పూజారి అడుగగ, నాకు ఎవరూ లేరండి. అందరు చిన్నప్పుడే పోయారు. ఇంతవరకూ ఎలాగో బ్రతికాను. ఇకముందు ఎలా బ్రతకాలో అంటూ ఏడ్చింది. నిజమే తల్లి వయసొచ్చిన పిల్ల ఒంటరిగా బ్రతకడం చాలా కష్టం. నీకేమి అభ్యంతరం లేకపోతే నాతోపాటు ఈ ఆలయంలో ఆ రాముని నీడలో వుందాం తల్లి. ఇన్నాళ్ళు ఒంటరిగా వున్న నాకు ఒక తోడు దొరికింది అంటు తృప్తి పడ్డాను అని పూజారి అంటె అలాగె అంటు వప్పుకుంది.

* * *

అప్పుడే ఈ విషయం వూళ్ళోకి ప్రాలింది,

---

దృశ్యాలు, శరీరం తేలిబోతున్నట్లవుతుంది, ఆశాజ్యోతి ఆరిబోతున్నవుతుంది. ఎవరో నన్ను పిలుస్తున్నట్లుంది, మళ్ళీ ఎవరో లాగుతున్నట్లవుతుంది, మాట తప్పాలనిపిస్తుంది, మాట నిలుపుకోవాలనిపిస్తుంది, నేనేమి చేయుచున్నది తెలియడం లేదు, నేనెవర్నో నాకు తెలియడం లేదు, ఎందుకో ఏమో తెలియడం లేదు.

కళ్ళలో చీకటి, సుడి గుండాలు తిరుగుతుంది. నేను సుఖంగా అందులో కొట్టుకుబోతున్నాను.

ఇప్పుడు జీవితం అమితానందభరితమై తెలియని తీయటి అనుబూతిని పొందుతున్నదె.


పూజారి రామయ్య, ఎవరో అంటరాని పిల్లను ఆలయంలో వుంచాడని. ఆవార్త అలా అలా ఆ వూరి పెద్దలవరకూ వెళ్ళింది. అందరికి ఆవేశం వచ్చింది. ఆశ్చర్యం కలిగింది. ఎంత ధైర్యం అనుకున్నాడండి. వెంటనె వూళ్ళోని రచ్చ బండవద్ద సమావేశం మొదలయింది. పూజారికి కబురు పంపారు. వెళ్ళాడు. వూరి పెద్ద లందరు అక్కడే వున్నారు. తను చేసిన నేర మేమిటో అర్థం కాలేదు. వీళ్ళందరు నన్నెందు కిలా వింతగాచూస్తున్నారు అనుకుంటు ఏమిటండి పిలిచారట అంటు అడిగాడు. అవును ఎవరో అంటరాని అమ్మాయిని దేవాలయంలో వుంచావట. ఎవరిచ్చారీ అధికారం? "ఒక అనాధను కాపాడడానికి ఒకరి అనుమతి కావాలా? ఒక మంచి పని చేయడానికి ఒకరిని అడగాలా? ఆపదలో వున్నవారిని ఆదుకోవడం మానవ ధర్మం కాదా?" మాకే ధర్మ వాక్యాలు భోదిస్తున్నావా? వెంటనె ఆ అమ్మాయిని ఇక్కడినుండి పంపించు లేదా?—ఏం చేస్తారండి కొడ్తారా, కొట్టండి కాని నేను పంపించను.

రామయ్యా ఏమిటి నీ వుద్దేశం? ఆ అంటరానిదాన్ని ఆలయంలోవుంచి మమ్మల్ని అవమానిద్దామనా? మమ్మల్నే ఎదిరిస్తావా? ఆ అమ్మాయిని బయటకు పంపించకపోతే నిన్ను ఈ వూళ్ళోనుండి వెళ్ళగొట్టేస్తాము జాగ్రత్తా అంటు ప్రక్కనున్న వాళ్ళచే వీడిని వూళ్ళోంచి గెంటించండిరా అంటు పురమాయించాడు. బాబు వద్దు బాబు అంతపని చేయకండి మీ కాళ్ళు పట్టుకుంటాను తాతలనాటినుండి మా వంశం ఈ వూళ్ళో ఈ ఆలయంలో రాముల వారికి సేవ చేస్తు గడిపింది బాబు ఈ నాడు మీరు వెళ్ళగొట్టకండి బాబు. అంటు ప్రాధేయ పడ్డాడు. వీల్లేదు అయితే ఆ అమ్మాయిని బయటికి పంపించు లేదా నీవు దానితోపాటే వెళ్ళు.

బాబు చదువుకున్న వారు మీరు చెప్పండి బాబు అంటు విలిపించాడు. అంతలో ఆ అమ్మాయి అక్కడికి వచ్చింది. బాబా నావలన మీరిన్ని భాదలుపడట నే చూడ లేను. నేనే వెళ్తాను, దిక్కులేనివారికి దేవుడే దిక్కని నాలాంటివారికి ఎక్కడ స్థానం దొరుకుతుందో అక్కడికే వెళ్తాను బాబా అంటు వెళ్ళిపోయింది.

అమ్మా వెళతావా తల్లి నన్నువిడిచి ఈ ముసలివాడిపై నీకు జాలిలేదా తల్లి అంటు పూజారి విలపించగా పోదయేల్లా వెనక్కి పరుగెత్తుకువచ్చి బాబాపైపడి ఏడ్వ సాగింది. ఏడవకమ్మా ఈ వూరు కాకపోతే మరో వూరు

ఎల్లప్పుడూ 'ఉషా' బనియన్లనే వాడండి!




USHA KNITTING COMPANY, TIRUPUR

వెళదాం తల్లి. "ఈ మున్నాళ్ళలో మనిద్దరి మధ్య ఎంతట విడదీయరాని బంధమేర్పడింది."

వెళ్తున్నా బాబు వెళ్తున్నా చదువుకున్న వారని, అన్ని తెలిసినవారని మీలో కుల, మత భేదాలుండవని మంచివారని అనుకున్నా బాబు. అంతా నాదే పొరపాటు బాబు. మీరు ఎంత చదువుకున్నా మీరూ, మీ అంతస్తు ఎంత ఎత్తు ఎదిగినా మనసు ఎదగలేదు బాబు అది కుంచించుకుపోయింది. ఈ మూఢ నమ్మకాలు, ఆచారాలు వెనుకటివారిలోనే అనుకున్నా కాని మీలో నేటి యువతరంలో కూడా వున్నాయని ఇప్పుడే తెలిసింది. దేశాన్ని ఉద్ధరించే యువతరం, ఈ యువతరానికి ఇటువంటి భావాలు, భేదాలున్నప్పుడు ఇంకా దేశం ఏం ముందుకుపోతుంది. చదువుకుంటే చాలదు బాబు సంస్కారం కావాలి. సాటి వారిని ఆదరించె సహనం వుండాలి బాబు. కాలం మారింది మనుషులు మారారు, మనుషుల నడివడి మారింది అన్నారు. కాని వేళ భాషలు కాదు బాబు, రావాలి మార్పు రావాలి. కుల మత భేదాలు పోవాలి. సమానత్వం పెంపొందాలి కేవలం అభ్యుదయం అంటు నినాదాల వరకే ఉండిపోకూడదు ఆచరణలో పెట్టాలి అప్పుడే దేశం బాగుపడుతుంది. అంతవరకు ఇలాగే వుండిపోతుంది బాబు.

వెళ్తాను బాబు వెళ్తాను.

సాయం సంధ్య వేళ బాలభానుడు క్రమ క్రమంగా మాతృ గర్భంలోకి వెళుతున్నాడు. పూజారి రామయ్య అమ్మాయిని తీసికొని వెళుతున్నాడు.

★

(25వ పేజీ తరువాయి)

అంది. అంతా లెక్క చూడలేదు గాని వంద రూపాయలు యిచ్చి వచ్చాను. నలుబయో యాబయో తక్కువైతే తర్వాతిస్తా నన్నాను'

'అబ్బ మీకేం తెలీదండీ! వాళ్ళ దగ్గర ముందు బేర మాడి తర్వాతే తీసుకోవాలండీ. తర్వాత వాళ్ళు అన్నంత యివ్వాల్సి వస్తుంది. రేపు బిల్లెంతయిందో అడిగి తెల్సుకోండి'

'అట్లాగేలే' అన్నాను.

మరునాడు స్కూల్ గ్రవుండ్‌లో కాశీనాథం కలిశాడు. నిన్న మొన్నటివలె గాకుండా, లాటరీలో లక్ష రూపాయలు వచ్చిన నిర్భాగ్యుని మొహానికి, పిల్లలు లేరు లేరు అనుకున్న వ్యక్తికి భార్య గర్భం ధరించి తొమ్మిది నెలలు నిండి పురిటి గదిలో భార్య, భర్త వెలుపల పుదాసీనంగా పచార్లు చేస్తుండగా అబ్బాయి పుట్టేడు, తల్లి బిడ్డ క్షేమం అని వార్త అందినపుడు ఆ వ్యక్తి మొహానికి, కాశీనాథం మొహానికి సంబంధం వుందనిపించి,

'ఏమిటి విశేషం' అన్నాను.

'ఏం లేదు బావా! మా యింటి ప్రక్కన విశ్వనాథం లేడా అతడి పెళ్ళి ఎత్తిపోయింది' అని నవ్వుతూ చెప్పాడు.

ఆ విషయానికి నవ్వేందుకొచ్చిందో నా కర్థం కాలేదు. 'అరే! ఎందుకెత్తిపోయిందోయ్'

"ఆయిన మూల నక్షత్రాన పుట్టాడట బావా! ఎవరికయినా పీడే కదా? అవునా లేదా?"

నేను ముభావంగా కూర్చున్నాను. విశ్వనాథం యింటర్ వరకూ నా క్లాస్‌మేటు. మంచి వ్యక్తి కూడాను.

"ఏం బావా?...ఎక్కడికి?" గట్టిగా అన్నాడు కాశీనాథం.

నన్నే అనుకొని అతనివైపు చూశాను. నన్ను కాదు దారంటపోయే వ్యక్తిని పిల్చాడు. "నాలాంటి వారు ఎందరు బావలో కాశీనాథంకు" అనుకున్నాను.

"నిన్నేం జరిగిందో తెలుసా బావా?" అన్నాడు.

"ఆఁ...ఏం జరిగింది?"